ప్రతిపక్షం

www.prathipaksham.in

శనివారం 01.11.2025

Published From Hyderabad

@prathipaksham

prathipaksham tv telugu







‘బీఆర్ఎస్ వస్తే సన్నబియ్యం బంద్ అయితాయి. ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ బంద్ అయితాయి. రేషన్ కార్డులు రద్దు చేస్తారు. మన ప్రభుత్వం పేదల ప్రభుత్వం. యువకుడు నవీన్ యాదవ్ ను గెలిపించండి. అసెంబ్లీలో మీ గొంతుకై సమస్యలను ప్రస్తావిస్తాడు. సెంటిమెంట్ కాదు, మన జూబ్లీహిల్స్ అభివృద్ధి కావాలి. అభివృద్ధి కోసం నవీన్ యాదవ్ ను గెలిపించండి. ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్, మంత్రిగా అజారుద్దీన్ మీకు అండగా ఉంటారు. జూబ్లీహిల్స్ లో గెలిపించండి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా’ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

బీఆర్ఎస్ వస్తే సన్నబియ్యం బంద్

- మన బిడ్డను గెలిపించుకోవాలి
- లేదా చారిత్రిక తప్పిదం అవుతుంది
- నవీన్ యాదవ్ ను మీరు గెలిపించండి
- ఇక్కడి అభివృద్ధి బాధ్యత నేను తీసుకుంటా
- మంత్రిగా అజారుద్దీన్ అండగా ఉంటరు
- పీజేఆర్ మరణించినపుడు వారు పోటీ పెట్టలేదా!
- ఇప్పుడు గులాబీ నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారు
- వెంగళరావు నగర్ కార్నర్ మీటింగులో సీఎం రేవంత్

ఎస్ కే జకీర్

హైదరాబాద్, అక్టోబర్ 31 : ‘రాజకీయాలలో ఒడిదుడుకులు ఉంటాయి.. ఎత్తు పల్లాలు ఉంటాయి. అవకాశం వచ్చినప్పుడు మన బిడ్డను గెలిపించుకోకపోతే అది చారిత్రక తప్పిదం అవుతుంది’ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా వెంగళరావు నగర్ కార్నర్ మీటింగ్ లో శుక్రవారం రాత్రి ఆయన మాట్లాడారు. 2007 లో పేదల దేవుడు పీజేఆర్ అకాల మరణం చెందితే బీజేపీ, టీడీపీ ఆయనపై గౌరవంతో పీజేఆర్ కుటుంబం నుంచి ఒకరిని ఏకగ్రీవం చేయాలని కోరితే తిరస్కరించింది కేసీఆర్ కాదా! టీఆర్ఎస్ నుంచి అభ్యర్థిని బరిలో పెట్టింది కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. ఈ దుష్టసంప్రదాయానికి తెర తీసింది ఆయన కాదా? చెప్పాలన్నారు. అలాంటి వాళ్లు ఇప్పుడు సానుభూతితో ఓట్లు పొందాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు. ఆనాడు పీజేఆర్ కుటుంబంపై పోటీ పెట్టిన వారికి ప్రస్తుతం సానుభూతి ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలోనూ సానుభూతితో గెలవాలని మొసలి కన్నీరు కార్చారని ఆరోపించారు. కానీ, ప్రజలు అభివృద్ధికే ఓటు వేసి శ్రీగణేశ్ ను గెలిపించారని గుర్తు చేశారు. నాలుగు వేల కోట్లతో కంటోన్మెంట్ లో అభివృద్ధి జరుగుతోందని చెప్పారు. ‘పదేండ్లు అధికారంలో ఉండి, ఆనాటి ముఖ్యమంత్రిగా ఉన్నాయన, మున్సిపల్ మంత్రిగా ఉన్నాయన జూబ్లీహిల్స్ కు వచ్చారా? ఇక్కడి ప్రజల ముఖం చూశారా? ఇక్కడి సమస్యల గురించి పట్టించుకున్నారా? మేం నగరాన్ని అభివృద్ధి చేయాలనుకుంటుంటే, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మెట్రో రైలుకు అడ్డం పడుతుండు, మూసీకి అడ్డుపడుతుండు, రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ కు పేరొస్తుందనే బీఆర్ఎస్ తో కుమ్మక్కై కిషన్ రెడ్డి నగర అభివృద్ధిని

మిగతా 2లో

‘జూబ్లీ’ ప్రచారానికి ‘సారొస్తారా!’

- ఎదురు చూస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు
- ఇంకా స్పష్టత ఇవ్వని పార్టీ వర్గాలు
- చికాకు పెడుతున్న కవిత సవాళ్లు
- ఇంకా గందరగోళం వీడని బీజేపీ
- విపక్షాల ప్రశ్నలకు కాంగ్రెస్ మౌనం

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 31 : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన ఉప ఎన్నికలు సంచలనాలకు మారుపేరుగా నిలిచాయి. అందులో ‘సారే’ కేంద్ర బిందువు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రెండో ఉప ఎన్నిక జరుగుతోంది. ఇక్కడ అధికార, ప్రతిపక్షాలు పోటాపోటీగా ప్రచారం చేస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్ షోలు, బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. సుమారు రెండేండ్ల పాలనా కాలంలో తామిచ్చిన హామీలను ఏమేరకు నెరవేర్చామనే సవాళ్లకు నిర్దిష్ట సమాధానాలు కాంగ్రెస్ పార్టీ చెప్పలేదు. చెప్పే ప్రయత్నమూ లేదు. గత ప్రభుత్వంపై ఆరోపణలు, విమర్శలు, నిందలు. ఇవి మాత్రము ఈ రెండేండ్ల కాలంగా ప్రజల

మిగతా 2లో

